తలవెంట్రుకలను పెంచును

రీటా కుదుళ్లకు బలము నిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్. తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేనుకొరుకు, ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును వేనకువేలు వాడి గుణమును పొందియున్నారు. మీరు కూడ నేటినుండియె రీటా వాడుడు.

రీటా ప్రతిశీషా దొరకును.
వెల సీసా 15 అణాలు.

RITA
HAIR TONIC

ప్రీతి నూనె

5,00,000 కండెలు — గట్టిదనమునకు, నమ్మకమునకు యెక్కువ పరీక్ష — 80 నెంబరు వరకు.

చేయబడి మధుర మిల్సు నూళ్లు వాటి నాణ్యతవలన శ్రేష్ఠమైనవిగా రుజువుచేయబడినవి.

మధుర మిల్సు కంపెనీ లిమిటెడ్.

మిల్లులు
మధుర, ట్యూటికోరిన్, అంబాసముద్రము

మేము సప్లయి చేయునవి
నేత, అల్లిక ఫ్యాక్టరీలకు అన్నిరకముల గ్రే యారన్సు.
మేము నేత నేయుము.

మా ప్రత్యేకతలు:
ఒంటినూలు - జంటి నూళ్లు - చీజ్ యారన్సు
పడుగునూలు - కోయారన్ - కార్డుయారన్
కోంబ్డుయారన్సు - వగైరా.

మేనేజర్సు:
మెసర్సు ఏ. అండ్ ఎఫ్. హార్వే లిమిటెడ్,
మధుర.

ప్రస్తుతము నూలు పంపకము కంట్రోలు చేయబడినది. నూలు అవసరములకు మీ రాష్ట్రము లేదా సంస్థానములోని టెక్స్‌టైల్ కంట్రోలు అధికారులకు దరఖాస్తు పెట్టుకొనవలెను.

CIBOL సైబాల్

మొటిమలు, అడుసుపుండ్లు, గజ్జికురుపులు, నెత్తురుగడ్డలు, కాలినపుండ్లు, తామర మొదలైనవానికి అమోఘమైన ఔషధం.

ఎల్లచోట్ల లభిస్తుంది

ఉత్పత్తిదారులు
THE SOUTH INDIAN MFG CO., MADURA.
ఏజెంట్లు: రాజన్ డ్రగ్ స్టోర్స్, సైనియప్పనాయక్ వీధి, మద్రాసు 3.
సీతారామ జనరల్ స్టోర్స్, బెజవాడ.
కిరణా మెడికల్ స్టోర్స్, బెంగళూరు సిటీ.
ఎం. ఓ. ఏ. గనీ అండ్ కంపెనీ, 96 రదాంరోడు, పోర్టు, కొలంబో (సిలోనుకు మేజంట్లు)

కావలెను

ఇండియాలో అతి పురాతనమైన (1871 లో స్థాపితము) గొప్ప ఖ్యాతియుతమైన ఆఫీసు తరఫున ముద్రాసు ప్రెసిడెన్సీ అంతటను, సమీపమునకూడ, కాస్త్రీక సంస్థానములలోను, బాగాలేనిచో మన కంపెనీకి రుసుంపట్టు కావలెను.

అవసరములు తెలి

ఎస్. వి. రామస్వామి అండ్ బ్రదర్సు
గవర్నమెంటు
కాంట్రాక్టర్లు, లైఫ్ ఇన్సూరెన్సు
స్పెషలిస్టులు లిమిటెడ్.
బ్రాంచి ఆఫీసు, మద్రాసు.

జి. జి. ఇండస్ట్రీస్, ఆగ్రా.

గ్రీసుటర్కీలకు అమెరికా సహాయం

గ్రీస్ టర్కీలకు సహాయం చేస్తానంటూ ట్రూమన్ అభ్యర్థుడిచ్చిన మాటకు ప్రాముఖ్య మింతింత అని చెప్పటాని కలవికాదు. అంటే క్రియకు అమెరికన్ ప్రభుత్వం సోవియట్ ప్రభుత్వంతో రాజకీయ సమరంలో ఇరుక్కున్నామని బహిరంగపరచట మన్నమాట. నెలలతరబడి విషయాలన్నీ ఆదికక్కకే తోసుకొస్తున్నాయి. ట్రూమన్, ప్రకటన ప్రభుత్వ కార్యదర్శి మార్షల్ కాళ్ళర్యం కలిగించలేదు. అతను కూడా ఈకొత్త పంథా నిర్మించటంలో చెయ్యికలిపినవాడే నిజానికి ఇది అతనూ, సహాయ కార్యదర్శి డీన్ ఆచిసన్నూ కలిసి తొక్కిన పంథారోయ్!

ఈట్రూమన్-మార్షల్-ఆచిసన్ ప్రణాళిక సూక్ష్మంగాచెప్తే సోవియట్ ప్రాదేశిక రాజకీయ విస్తరణాన్ని అరికట్టిఅడ్డుగా నిలపటమని అర్థము. వీలయితే రష్యా సరిహద్దులకు నెలుపట సోవియట్ ప్రాబల్యం సన్నగించి రూపుమాసేట్టు చేయటం.

అందుచేత ప్రపంచంలో మారుమూల ప్రదేశా లన్నిటిలోనూ కూడా, అమెరికన్ విదేశవిధానముపట్ల సంచలనం కలిగి తీరుతుంది.

ఈ మధ్యవారాల్లో, ఈ విదేశవిధానం, తయారు చేసిన ప్రముఖులలో కొందరితోటి సంప్రదించాను. మూడవ ప్రపంచ యుద్ధం రాకుండా ఆపి, ప్రజాస్వామ్య విధానాలకు నియంతృత్వపు టలబడి కలగకుండా చేయాలంటే ఇదొక్కటే పద్ధతని వాళ్లు పూర్తిగా నమ్ముతున్నారు.

జనరల్ మార్షల్ బహిరంగంగా చెప్పినమాటే, "సమష్టి భద్రతలోనే నమ్ముతున్నామని," వాళ్లూ అంటున్నారు. 1930 లో సోవియట్ ప్రభుత్వపు ఫారిన్ కమిస్సార్, మాక్సిమ్‌లిట్వినావ్ గొప్పగా ఆచరణలో తెచ్చిన సూత్రమూ ఇదే. సమష్టి భద్రతఅంటే, యుద్ధం రాకముందే తొందరగా మేల్కొని, రాకుండే నివారణోపాయాల ననుసరించట మన్నమాట. రెండవ ప్రపంచయుద్ధం రాకుండా ఆపి ఉండాలంటే, 1931 లో, జపాను మంచూరియాను ముట్టడించినప్పుడు, 1935 లో ముస్సోలినీ అబిసీనియాపై దాడి చేయలేనప్పుడు, 1936 లో హిట్లర్ రైన్‌లాండును పునస్వాధీనం చేసినప్పుడు, హిట్లర్ ముస్సోలినీలు స్పెయిన్ ప్రజకు విరుద్ధంగా స్పెయిన్‌లో జోక్యం కలుగచేసికొన్నప్పుడు, ఆనాడే ఆపిఉండాల్సిందని వాళ్ళంటారు.

ఈమధ్య ఒక అమెరికన్ రాజనీతిజ్ఞుడు నాతో ఇల్లా అన్నాడు: "మూడవప్రపంచ సంగ్రామానికి 1931. లేక 1935 లు ఈనాడు సంభవించినవి. మంచూరియా బదులు గ్రీస్, అబిసీనియా బదులు టర్కీ ఈనాడు ప్రాతిపదికలుగా ఉన్నాయి.

తప్పో, ఒప్పో, ఏదయినా, ట్రూమన్ ప్రభుత్వనాయకులు, ప్రపంచ పరిస్థితులను చూచి కంగారుపడుతున్నారు. ఒకాయన తింటూన్న తిండి వదలిపెట్టి రెండు కణతలూ నొక్కుకొంటూ, "మధ్యప్రాచ్యం కూడా కమ్యూనిష్టయిందా, మన దేశానికి దెబ్బే" అన్నాడు.

అమెరికన్ విదేశరాజ్యాంగ నీతిలో ట్రూమన్ పైటపెట్టిన, ఈ ఘాటైన మార్పు రాటానికి ఈ భయమే ఆధారమని తెలుస్తూంది.

అమాయకులూ, అతిమాయకులూ కూడా మధ్యప్రాచ్య క్లిష్టతలు, సమష్టి రాజ్య సంఘానికి తప్ప అమెరికాకు అవసరంలేదని వాదిస్తారు. కాని ఆరాజ్య సంఘంలో సోవియట్ రష్యాలకుకూడా సభ్యత్వముండగా ఈ క్లిష్టతలను సమష్టి సంఘానికి వదలటం ఎల్లా పీలవుతుందో? గ్రీస్, టర్కీలలో ఈ అమెరికా చర్య, సోవియట్ విస్తరణ నరికట్టేందుకుద్దేశింపబడింది. పరిస్థితులనుబట్టి సత్వర కార్యాచరణం అవసరం. సమష్టిరాజ్యసంఘంలో అయితే, సోవియట్ ప్రభుత్వం, నెలలకొద్దీ, ఈ చర్య సాధ్యంకాకుండా, జాప్యం చెయ్యవచ్చును.

సోవియట్ నిరంకుశత్వానికి తాము గట్టిగా వ్యతిరేకంగా ఉన్నసంగతిని, అమెరికా రహస్యంగా ఉంచటం మానేసింది. ఈ గ్రహాధిపత్యంలోనే మాస్కో సమావేశం జరుగుతున్నది. గ్రీస్, టర్కీలలో ఇల్లాంటి తీవ్ర విధానం అమెరికా అవలంబించటము మాస్కో అగ్రరాజ్య చతుష్టయ సమావేశంలో, గ్రేట్ బ్రిటన్ ఫ్రాన్సులను అమెరికాపక్షంగా ఉండుకోటానికి ఉత్తమపద్ధతిగా అనిపించింది.

అమెరికా రహస్యోక్తి సాంత్వన వచనాలు పలుకుతూ నెమ్మది మాటలలో అభ్యర్థనలు చెప్పటంతో తృప్తిపడి ఊరుకున్నంతకాలమూ, చిన్న చిన్న రాజ్యాలన్నీ రష్యాని ఎదిరించి నిలబడలేకా, రష్యాపద్ధతి కాదనలేకా, సంతే హిస్తూ ఊరుకుంటున్నాయి. ఇప్పుడు ట్రూమన్ స్పష్టంగా సోవియట్ విస్తరణను రాజకీయంగా ప్రాతికూల్యం పెలియచ్చుటంతో, ఇంతవరకు పిరికినుంచలతో రష్యా అమెరికాల మధ్య ఎటూ ఊగలేకుండా భయపడుతూన్న చిన్నరాజ్యాలన్నీ ఎటో అటు స్పష్టంగా తేలిపోతాయనీ కొత్త మిత్రులు తప్పకుండా ఏర్పడుతారనే వాషింగ్టన్ వర్గాలభిప్రాయపడుతున్నాయి.

ఈ పరిస్థితులు ప్రపంచాన్నంతటికీ మళ్ళీ కొన్నేళ్ళనాకో ఈ ట్రూమన్-మార్షల్ అభినవపంథా తృతీయ ప్రపంచ సంగ్రామాన్ని ఆపుతుందా లేక తొందరలో తెప్పిస్తుందా అన్నవాదనలో కీడవచ్చును. ఒక్కవిషయం మాత్రం బాగా స్పష్టమయినట్లే తోస్తుంది. రష్యా ఇప్పుడింకో యుద్ధం ఆరంభించలేని నీరసస్థితిలో ఉంది. అమెరికాలో యుద్ధమారంభించే కళ కనిపించదు. కొన్నేళ్ళదాకా, అధవా రెండు మూడేళ్ళదాకానైనా ప్రపంచశాంతి అనుభవిస్తుంది. అందు మూలంగా, ప్రపంచ పటాన్ని స్పష్టంగా అవగాహన చేసుకోనేందుకు ఇదే మంచి సమయము కావచ్చును.

అమెరికా, గ్రీసు టర్కీలకు బలంగా నిలిస్తే, యుద్ధమే రావలసినా, ఇప్పట్లో చిన్నచిన్న యుద్ధమేదీ సంభవింపదనేది మాత్రం స్పష్టమౌతూంది. యుగోస్లేవియా లేక బల్గేరియా, గ్రీసుతో యుద్ధం చేయాలన్నా, స్వల్ప ప్రయత్నంగా టర్కీలో ప్రవేశించాలన్నా, అమెరికా తోటే తన్నూలంగా యావత్ప్రపంచం తోటి యుద్ధం సంభవిస్తుంది.

క్రెమ్లిన్ సభ్యులందరికీ, సోవియట్ ప్రాబల్య విస్తరణకు కమ్యూనిస్టు ప్రచారంతో సైనికంగా ప్రయత్నించితే అమెరికా తప్పకుండా ప్రతివిధాన మవలంబిస్తుందని ట్రూమన్ నిశ్చితంగా తెలిపాడు. అధమం అమెరికా అభిప్రాయాలు మాకు తెలియవని, మాస్కో సమావేశ సభ్యులంటూనికైనా వీలుండదు.

బ్రిటిషువారు యుద్ధంలో పాల్గొంటారని తెలిస్తే 1914 లో కైజర్, బెల్జియం మీదికి దాడిచేయటం పోయేవాడేమో నని వాదించేవారు. హిట్లర్ ముస్సోలినీ లనాపాలంటే, నియంతలు ఏవిదేశస్వాతంత్ర్యాన్నైనా కబళింపప్రయత్నిస్తే ప్రజాస్వామ్య దేశాలన్నీ యుద్ధం చేసితీరుతామని వాళ్లకు చెప్పవలసిఉంటుందని, మాక్సిం లిట్వినోవ్ మొదలైన ఫాసిస్టు విరోధులు అనేవారు. జనరల్ మార్షల్ కూడా మాక్సిం లిట్వినోవ్ అభిప్రాయానికి వచ్చాడు. స్టాలిన్‌తో మార్షల్ బట్టబయలుగా మాట్లాడుకోటం చాలా ముఖ్యం. కాని మార్షల్ లిట్వినావ్‌తో, మనస్సూ మనస్సూ విప్పుకొని మాట్లాడుకొంటే మరి ఉత్తమంగా ఉంటుంది.

మాజీ ప్రభుత్వ ముఖ్యుడూ, మాజీ ఫారిన్ కమిసార్ మాట్లాడుకోటంలో, చాలా సమానాభిప్రాయాలు పైలుపడవచ్చును. ఇంగ్లండు, ఫ్రాంసు అమెరికాలతో సద్బాంధవ్యాలు కలిగిఉండటమే, రష్యాకు, టర్కీ, ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్లలో ఏదో కొద్దిలాభాలు పొందచూడటం కంటే చాలా ముఖ్యం. ఈ లాభాలవల్ల పై బాంధవ్యాలు చెడుతాయి.

ప్రస్తుత సోవియట్ విదేశ రాజనీతి, లిట్వినావ్ భావాలనుంచి తల్లక్రిందులయి అతనికి పూర్తి విరుద్ధమైన భిఛేరిన్, పద్ధతులకు మనక్కపోయింది. భిఛిరిన్, జర్మన్ పక్షపాతి, బ్రిటిష్ విరోధి, ఆసియా మానసపుత్రుడు. భిఛిరిన్ ఉద్యోగంలో ఉన్న దశాబ్దమూ, (1918-29) రష్యా చాల నీరసస్థితిలో ఉండీ కూడా విప్లవ మార్గాలలో విస్తరింప ప్రయత్నించింది. 1929 నుంచి 39 దాకా లిట్వినావ్ అధికారంలో ఉండగా, రెగి సంపబలం ఉండీ కూడా, శాంతిమయంగా ఉంది. ఇప్పుడు మళ్లీ నీరసపడి ఎల్లా అయినా విస్తరించు కోవాలని ప్రయత్నిస్తూంది. కాని, ఆర్దాహాన్ రాష్ట్రాలు డార్డెనెల్స్ రక్షణార్థం తన కొండలి టర్కీని తన ప్రాబల్యంలో పడిఉండమంటుంది. రష్యా! అందుకు ఎదురు టర్కులు, సైనికంగా పూర్తిగా సిద్ధమయి తత్కారణంగా ఆర్థికంగా దివాలా తీసి ఉన్నారు.

రష్యా నీరసపడి ఉంది. యుద్ధం ప్రారంభించలేదు. తన పరిసర దేశాలకంటే ఇంగ్లండు ఫ్రాంసు విషయికంగా రష్యాకు ప్రాదేశిక స్థానబలిమి ఉంది. యూరపు ఆసియాలలో అధిక భాగం, రాజకీయ ఆర్థిక, సాంఘిక, కల్లోలాలలో పడి ఉంటం కూడా, రష్యాకు ఒక పెద్ద లాభం.

రష్యా, అమెరికా, ఈ ఇద్దరు జెట్టెల మల్ల యుద్ధమూ చూడబోతున్నాము. రష్యా కున్న స్వతస్సిద్ధ బలాలను ఎదుర్కొనేందుకు అమెరికా ఏమేమి చెయ్యనున్నదో చూడాలి.

లూయిస్ ఫిషర్

చిన్నకథ

ఆర్థికరహస్యం

గుడిశేమాయకింద అప్పన్న చుట్ట తాగుతూ కూర్చున్నాడు. తను ఆస్పత్రిలో ఉన్న నెలరోజుల్లోనూ ఎన్నెన్నో మార్పులు జరిగాయి. తనభార్య గురివి ఇంటిపక్క నరిసిగాడిని పెళ్లి చేసుకుంది. దానికి సిగ్గులేదు. 5 ఏళ్ల కూతురు కూడాను. మొగుడు బతికుండగా ఇంకోడిని చేసుకుంది.

తను కొత్తగా చేసుకున్న పెళ్లాం, లచ్చి, పొయ్యిలో నిప్పు రాజేసి బయటికొచ్చింది. ఇల్లల్లా పొగచేసింది. జుత్తుకి ఆముదం రాసి కొప్పెట్టుకుంది. ముఖానికి పసుపురాసి కొనీ అంటి కుంకం బొట్టు పెట్టుకుని అమ్మవారిలా తయారయింది.

"గడప కడ్డంగా కూర్చొని ఏట్లా చూస్తున్నావ్"

"ఏటేసేదే, ఎక్కడికెళతి?"

"ఎటూసేదు."

మొదటి పెళ్లాం గురివికన్నూ, కట్టేటట్టు తను తెచ్చిన సిలపరి కడియాలు తీసి ఇచ్చాడు,

"ఎంత సక్కనున్నాయి" మురిసిపోయింది లచ్చి.

"మరేటనుకున్నావ్, ముప్పావలడ్డు లిచ్చాను."

"ఇవి పట్టుకొని నడుస్తుంటే దారిన పొయ్యేవాళ్లంతా ఏడుస్తాలు."

కుంచిరకం, తెలిసిందా, ఎంపిలో లిగాలు వంటాయి."

లచ్చి కడియాలు కాళ్లకి పెట్టుకొని వాళ్లింట్లోకి నడిచింది.

"అరెంగు కెల్తావు - అల్లగుమ్మంవోకి"

"నీకేం, సేసెత్తా" కొంటెగా నవ్వుతూ అంది,"

"పొద్దు - ఎల్లొద్దు."

"పరిసే, కాని కొల్ల ఏల్లకి సిలపరి మట్టెలుంటే అడిగేవా ఇంక - రేపు తెచ్చిపెట్టగా."

"తెస్తాన్నె - ఎల్లు, లోపుకెల్లు" సంతోషంగా భార్యనిచూసి నవ్వేడు.

నరిసిగాడింట్లోంచి ఇదంతా గురివి చూస్తూనే ఉంది. దాని కడియాలూ, దాని నడకాయాని, బయటికొచ్చింది. ఆడు కుంటున్న పిల్లని ఈర్ష్యగా నాలుసు చరిచింది.

"దొంగనంజ-ఊరొళ్ళ సొమ్ముపడేసుకుందామనే! సిగ్గనేని జలకు ఫీ."

మరో రెండు చరుపులు చరిచింది. పిల్ల జారిపోయిన గోచీ సద్దుకుంటూ రాగాలు పెట్టింది. అప్పన్నకి కోపొచ్చింది. "ఒసీ, నెప్పుతున్నాను ఇనుకో. పిల్లని బాదినావంటే మరి మాట చక్కగు - ఎరికా."

"ఫీ, సిగ్గులేనోడివి కాకపోతే, సిన్ని గాడొదిలేసిన రంగు నంజనింట్లో ఎలా ఎట్టుకున్నావ్."

"సువ్వెటిసేసినావే, నడిసేటా; నిన్ను కట్టెట్టి నరికినా పాపం లేదే - పది దినాల పాటు ఆస్పత్రిలో పడుంటే నరిసి గాడిని కొట్టాను నేనే-నంగా" గుట్లు ఎర్రగా చింత నిప్పల్లాచేసి పక్కనున్న కర్ర తీశాడు. లచ్చి గురివిని నానా బూతులు తిట్టింది. గురివిమాత్రం సామాన్యందా - అదీతిట్టింది. గొడవ పెద్దదయింది.

నరిసిగాడు మాత్రం తాగాతాగి కుక్కలా ముడుచుకొని పడుకొన్నాడు.

"నాయాళ్లా, టొకోయే, బస్సుకైవేగులో నువ్వు సేసేపనులు నా కెరికి లేదనుకున్నావా ఏటి" గురివి ఎత్తి పొడిచింది.

"ఓలమ్మ, నువ్వూ ఎట్టిపాడబడమే ఛేటి నాకెరికి నీసంగతి, నీ కిడకిసలు, నీ పకపకలు."

జగడ మెక్కువపుతున్నకొద్దీ రంకులు బయటపడుతున్నాయి.

"ఊరుకోండి - ఎవ్వరేనా వోగత్తితో నరికేస్తా" నరిసిగాడు కర్రతీశాడు - నరికేడానికి.

గురివి కొంచెం వెనక్కి తగ్గింది. "నీ-సిగ్గులేనిజలకు, బతికిపోసేం, పస్తేసేం - పెల్లాన్ని సేసుకున్నానగా చూరా."

రామిగాడు చుట్ట నములుకుంటూవచ్చాడు. వాడంటే కూలాన్లందరికీ అభిమానం. కారణం వా డందరికంటే ఎక్కువజూలి తెస్తాడు. నాలుగోక్లాసుదాకా చదివాడు. అంతే.

"ఏరా అప్పన్నా ఏటి తగువు?"

"ఏరిసేదేయ్, ఈ ఆడోళ్లు పల్లకుండ సేరు-ఎటునుంచేటి?"

"ఇనసిపిట్టేరు, నరిసిగాడిని ఇయాల కాడినించి పనిసంలో తీసేశాడు-ఆడుతాగి పనిసెయ్యడట - కరమము లెప్పుతాడేటి-" తన నాలుగో క్లాసు విజ్ఞానం మాటల్లో దొర్లించాడు.

"ఏటిరా, తిమ్మడూ" అంటు కొప్పు రుమాలుకని లేచాడు. నరిసిగాడు - పని పోయిందనగానే మన్నువదలింది-

"పనిలోకి రానీడంట"

"మాదుమరి - మక్కలిరగ తంతే ఆడి చాబుకినికిరవాలి"

"వాళ్లేరా - ఆచిగిరేది, ఆడికాడ చినుకురా".

"కాకపోతే ఏటి. ఆడి తినేది పది దినాలపాటు నా కెట్టుసను-నాకేతి సూపుతాంగంలేకే ఇలానున్నాగాని-నేకపోతే నా-అంతే నంజకొడుకుని" అంటూ ఆడవాళ్ల ముందు పౌరుషం చూపించి, గురివి జుట్టుపట్టుకొని గుడిసిలోకి ఈడ్చుకుపోయాడు.

తనువు దాంతో చల్లారింది. ఎరిమానాన్న వాడు పోయేడు. గీకటి బాగాపడింది. మూలాన్న పలియంట పిల్లలు చలికాచుకుంటున్నారు. ఒకడి ఒంటిమీద గుడ్డపేలికైనా లేదు.

అప్పన్న, అగుసుమీద కూర్చుని చుట్ట పొగ పరుస్తున్నాడు.

గురివి చీకట్లో వెల్లిగావచ్చి అప్పన్న చేతిలో ఇంత పొగాకు పెట్టింది.

"నువ్వు నేలదినాలపాటు ఆసుపత్రిలో పడుంటే నే నిక్కడే టి తాగాల పెట్టుసేకపోతే నరిసిగాడిలో ఏ ఆడదేనా పోతాదా పెప్పు" ఈ ఆర్థిక రహస్యం చెల్లడికాగానే అప్పన్న మనసు చల్లబడింది.

"ఆదు తాసుబోతు"

"సత్తం! పనికిమాలినోడు,"

"పని పోసుట్టుకున్నాడు,"

చీకట్లో, గురివి, అప్పన్న చెయ్యి పట్టుకుంది.

"లచ్చి సూస్తది-పద"

"సూడనీ పనకేం"

"అయితే పద గుడిసిలోకి"

ఇద్దరూ గుడిసిలోకి వెళ్లేసు ఆ చీకట్లో-బయట గుడ్లగూబ కూసింది.

బొమ్మిరెడ్డిపల్లి సూర్యారావు

మొదడుకు - నరములకు

అశ్వగంధాధికల్పం

విటమినులు, కాల్షియం: కస్తూరీగలది
నీరసము, నిస్త్రాణ, శుక్రనష్టము, వీర్యము పలుచనగుట, నరములబలహీనత, మధ్య వయస్సుగలవారికి, మూడైనా, సంభోగశక్తి అతిశయించును. అత్యంత వీర్యవృద్ధికరము, బుద్ధితో పనిచేయువారికి అమృతము. అత్యద్భుతబలవర్ధక రసాయనం. (20 రోజులకు) డబ్బీ రూ. 5. పోస్టు ఖర్చుపేరు.

చరకాశ్రమం - ఆయుర్వేద ఫార్మసీ, 196, పట్నం బజారు. గుంటూరు.

బ్రాంచీలు:—బెజవాడ (బ్రాడు పోలీసుస్టేషనుదగ్గర. పార్కురోడ్డు); నరసరావుపేట; జగ్గయ్యపేట.

బహుమూత్రనివార్ణిమాత్రలు

బహుమూత్రము ఎంతకాలమునుండి బాధింపుచున్నను, గ్యారంటీగా గుణము నిచ్చును. ఒక నెలకు సరిపోవుమందు రు.10/- 15 దినములకు సరిపోవుమందు రు. 6/- పోస్టు ఖర్చులు ప్రత్యేకము. అక్షరతతో పగలు పొద్దుగుంకవలెను.

Dr. M. V. R. Patruda
శ్రీ ఆంజనేయ ఆయుర్వేదఫార్మసీ,
బొయిపాలెం రోడ్డు, విశాఖపట్నం.

బహిష్టు ఆగినదా? విచారింపవద్దు.

హెచ్చరిక:- అశాస్త్రీయమయిన మందులను వాడవద్దు. పేరొందిన వైద్యుని (గవర్నమెంటు రిజిష్టర్డు) "రజోనిరోధిని" తినికొనుడు, విరసాయమైనది. ఎటువంటి నరిగిన ఏతులోను, 4/5 మానమయిగా నివారిస్తుంది. 24 గంటలలో తిరిగి ప్రమప్రారంభ మగును. గ్యారంటీ యివ్వబడును. ఖరీదు రు. 3-8-0 వి. పి. అ. 0-12-0. రోదకి. వంశాన నిగ్రహమునకు శ్రేష్ఠమైనమందు, ఒక మారే కడుపులోనికి తినికొనవలెను. ఆరోగ్యం, బహిష్టు మామూలుగా వుండును. వైద్యులచేతను వ్రజలచేతను పొగడబడినది. గ్యారంటీ యివ్వబడును. ఖరీదు శాశ్వతమునకు రు. 5/- తాత్కాలికము రు. 2-8 వి. పి. అ 12 ఆ. కాబలయిండ్లీషులో వ్రాయుడు.

Kaviraj Ni BHATTACHARYA, (A. P. Kavya-Vyakaranatirtha Vishagacharya, No.120/1/1 Upper Circular Rd. Calcutta.



బైల్ బీన్సు క్రమము తప్పకుండా నిత్యమూ సేవించేయెడల, మీ దేహములోని మలినపదార్థములన్నీ బైటికి పంపివేయబడతవి. మీ జీర్ణశక్తి చక్కబడును. రక్తప్రవాహము ఆనూలముగా పరిశుభ్రపడును.

పేరొందిన యీ వనస్పతి చికిత్సవల్ల పైత్యము, అజీర్ణము, దీర్ఘశిరోబాధలు, మలబద్ధకము, తీవరజబ్బులు, తలదిమ్ము, కీళ్ల వాతము మున్నగు వ్యాధులన్నీ నివారించబడుతవి. యౌవనోచితమైన తేజోబలాలనూ, చురుకుదనాన్నీ పొందుము. కేవల వనస్పతి సంబంధమైనట్టియు, ప్రకృతి సిద్ధమైన విరేచనకారి టానిక్కు అయిన

బైల్ బీన్సు
BILE BEANS
సేవించుడు.

దొరుకును

హారతి కర్పూరం పొడి-బిళ్లలు—మెంథాల్ క్రిస్టల్సు— ఇంగువ టోకుగాను—చిల్లరగాను దొరకును.

గోపాల్జీ చాంప్లీ అండ్ కంపెనీ,
నెం. 30, గోవిందప్ప నాయకవీధి, జార్జి టౌన్, మద్రాసు.
టెలిగ్రాము: "OCEAN" టెలిఫోన్: 2170

బరమా - ఉలి - చిత్రిక మున్నగు అన్నిరకాల

కంసాలి-వడ్రంగి పనిముట్లు సరసమైన ధరలలో

కావాలంటే దిగువ అడ్రెసుకు వ్రాయండి.

BISWAKARMA-VANDAR
FACTORY OWNER AND GOVT - CONTRACTOR
56, CLIVE STREET, (2nd Floor) CALCUTTA.